పోలింగ్ ఏర్పాట్లలో అధికారులు బిజీబిజీ
సమస్యాత్మక గ్రామాలు, కేంద్రాలపై నిఘా
సీ విజిల్, సువిధ యాప్‌పై అవగాహన

# సమస్యాత్మక గ్రామాలు, కేంద్రాలపై నిఘా

కూసుమంచి, అక్టోబర్ 18: పాలేరు నియోజక వర్గంలో ఎన్నికల సందడి మొదలైంది. జిల్లాలో అత్యధిక సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక గ్రామాలు పాలేరులోనే అధికంగా ఉన్నాయి. దీంతో పోలీసులు ఆయా గ్రామాలు, పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా పెట్టింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అధికారులు ఇప్పటికే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి వీపీ గౌతం ఆదేశాలతో నియోజకవర్గంలో ఎన్నికల ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి రాజేశ్వరి ఆధ్వర్యంలో రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, అధికారులు పర్యవేక్షిస్తున్నారు. సీఐలు, ఎస్సైలు మండలాల వారీగా తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమావేశాలు, తీసుకోవాల్సిన నిర్ణయాలపై సమీక్షలు పూర్తి చేశారు.

**పెరిగిన పోలింగ్ కేంద్రాలు**

2019 ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో 265 పోలింగ్ కేంద్రాలు ఉండగా ప్రస్తుతం 289కి పెరిగాయి. ఓటర్ల సంఖ్య గతంలో 1.97లక్షలు ఉండగా ఈసారి 2.32 లక్షల మంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఈ నెల చివరి వరకు కొత్త ఓటర్ల నమోదు ఉండడంతో ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నది. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సంబంధిత పోలీస్ అధికారులు కూసుమంచి, రూరల్ సీఐలు జితేందర్‌రెడ్డి, రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు పర్యవేక్షిస్తున్నారు. గతంలో పోలింగ్ కేంద్రాల్లో ఎక్కడ సమస్యలు ఉత్పన్నమయ్యాయో పరిగణలోకి తీసుకొని ప్రతి కేంద్రాన్ని స్వయంగా పరిశీలించి తగిన ఏర్పాట్లకు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రం 1 నుంచి 64 వరకు తిరుమలాయపాలెం మండలం, 65 నుంచి 164 వరకు ఖమ్మం రూరల్, 165 నుంచి 230 వరకు కూసుమంచి, 230 నుంచి 289వరకు నేలకొండపల్లి మండలంలో కేంద్రాలు ఉన్నాయి.



గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీ విజిల్ యాప్ ఫ్లెక్సీలు

**సమస్యాత్మకంగా 103 పోలింగ్ కేంద్రాలు**

జిల్లాలో అత్యధికంగా పాలేరు నియోజవకవర్గంలోనే సమస్యాత్మక గ్రామాలు ఉన్నాయి. నాలుగు మండలాల్లో 103 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అధికారులు గుర్తించారు. నియోజకవర్గంలో సమస్యాత్మక గ్రామాలు 53 ఉన్నట్లుగా గుర్తించి వాటిల్లో ఇప్పటికే పోలీసుల సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక గ్రామాల విషయంలో పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు ఎక్కువ దృష్టి పెట్టారు.

**సీ విజిల్ యాప్, సువిధ యాప్‌పై అవగాహన**

ఎన్నికల్లో సీ విజిల్ యాప్, సువిధ యాప్‌పై రాజకీయ నాయకుల్లో అవగాహనతోపాటు గ్రామాల్లో పంచాయతీ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. సీ విజిల్ యాప్‌తో ఫిర్యాదులు, ఎన్నికల్లో అక్రమాలు, నిబంధన, ఉల్లంఘన వంటి వాటిపై తక్షణ ఫిర్యాదుకు ఎన్నికల సంఘం విడుదల చేసింది. 1950 లేదా 08742-221950 నెంబర్లకు 24 గంటల్లో ఎప్పుడైనా ఫోన్ చేసేలా సీ విజిల్ యాప్‌ను ఏర్పాట్లు చేశారు. యాప్‌ను వినియోగించుకోవాలని అధికారులు పేర్కొంటున్నారు.

## గట్టుసింగారంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల అధ్యయనం

కూసుమంచి రూరల్, అక్టోబర్ 18: మండల పరిధిలోని గట్టుసింగారంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, గ్రామీణ ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులపై కేంద్ర మానవ వనరులశాఖ ఉద్యోగులు అధ్యయనం చేస్తున్నారు. బీహార్, ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాలకు చెందిన అసిస్టెంట్ సెక్షన్ అధికారులు ప్రతీక్‌కుమార్, సర్ఫ్రాజ్ అహ్మద్, లోకేష్‌శైనీ, పంకజ్‌కుమార్, శ్యామ్‌జీత్ యాదవ్ శిక్షణలో భాగంగా ఈ నెల 16 నుంచి 20 వరకు క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తున్నారు. ప్రభుత్వ పథకాల అమలు, వ్యవసాయం, ఇతర వృత్తుల వారి ఆర్థికాభివృద్ధి, సామాజిక పరిస్థితులు, మహిళా సాధారికత, విద్యాప్రమాణాలు తదితర అంశాలపై ఇంటింటికి తిరిగి సమాచారం సేకరిస్తున్నారు. వీరికి పంచాయతీ కార్యదర్శి అంజయ్య, మండల పరిషత్ అధికారులు సహకారం అందిస్తున్నారు.


**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోతు సుజాత,** భర్త : **శంకర్, వయస్సు : 34** సం||లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఓల్డ్ ఇ.నెం. 2-1, యిందుకు న్యూ ఇ.నెం. 2-1/1, వి.వెంకటాయపాలెం గ్రామము, రఘునాథపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఖమ్మం రూరల్ సబ్ జిల్లా ఖమ్మం జల్లా పరిషత్ రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం గ్రామ పంచాయితీ ఏరియాలోని ఓల్డ్ ఇ.నెం. 2-1 యిందుకు న్యూ ఇ.నెం. 2-1/1నకు చెందిన స్థల విస్తీర్ణం. 252-48 చ||గ|| లేక 211-10 చ||మీ|| నందు నిర్మించిన ఆర్.సి.సి. రూఫ్ బిల్డింగ్ : 499-91 చ||అ||, ఆర్.సి.సి. రూఫ్ టాయిలెట్స్ : 67-50 చ||అ||, విద్యుత్ సర్వీస్ నెం. 00233, గ్రామ పంచాయితీ నీటి పంపు, బోర్ మరియు ఈ ఇంటికి నాలుగు వైపుల యున్న స్వంత ప్రహరి గోడలుతో సహా **డాక్యుమెంట్ నెం. : 11956/2015** గా గల అట్టి మొత్తం స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : బానోతు దీప్లా గారి ఇల్లు, **పడమర** : 30-0 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం** : బానోతు పీక్లా గారి ఇల్లు, **దక్షిణం** : మూడు శంకర్ గారి ఇల్లు.

**జి.హరేందర్ రెడ్డి**
**అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9848022542**


## డిజిటల్ చెల్లింపులు చేయాలి


అవగాహన కల్పిస్తున్న ఏడీఈ కోక్యా నాయక్

కూసుమంచి, అక్టోబర్ 18: విద్యుత్ వినియోగదారులు డిజిటల్ విధానంలో బిల్లులు చెల్లించే విధానాన్ని ఉపయోగించుకోవాలని ఏడీఈ కోక్యా నాయక్ అన్నారు. బుధవారం కూసుమంచిలోని దుకాణాలు హోటళ్లు, వ్యాపార వాణిజ్య సంస్థల వారికి విద్యుత్ బిల్లుల డిజిటల్ చెల్లింపులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఈ మాట్లాడుతూ.. ఫోన్ ద్వారా డిజిటల్ చెల్లింపులను ఎప్పుడైనా చెలించుకోవచ్చు. నెలవారి బిల్లుల చెల్లింపు విషయంలో సంబంధిత తేదీల్లో నిర్ణయించిన ప్రదేశాల్లోకి వెళ్లి బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. కానీ డిజిటల్ చెల్లింపులతో ఇలాంటి సమస్యలు ఉండవన్నారు. అకౌంట్స్ ఆఫీసర్ కల్యాల శ్రీధర్ మాట్లాడుతూ.. డిజిటల్ చెల్లింపులు 24/7 గంటల్లో ఎప్పుడైనా చెల్లించుకోవచ్చన్నారు. ఏఈ గ్రేస్ సుజన్, ఎస్ఎల్ఐ నర్సింహారావు, లైన్ ఇన్‌స్పెక్టర్ హన్మంతరావు, సిబ్బంది బాలాజీ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి


మాట్లాడుతున్న ఎంపీపీ మంగీలాల్, నాయకులు

తిరుమలాయపాలెం, అక్టోబర్ 18: బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎంపీపీ బోడ మంగీలాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న అన్నారు. మండలంలోని తిప్పారెడ్డిగూడెం, హైదర్‌సాయిపేట, జల్లేపల్లి, చంద్రుతండా, మహ్మదాపురం గ్రామాల్లో బుధవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఇంటింటా ప్రచారంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు, పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కందాళ స్టాలిన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, ఆర్మీ రవి, వేల్పుల వీరన్న, వున్నం వెంకటేశ్వర్లు, బోడ మంచానాయక్, వీరబోయిన శ్రీనివాస్, కేశరాజు శ్రీలత శ్రీనివాస్, పోలెపొంగు రామచంద్రు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్ష మేరకే హామీలు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రమ్య

కూసుమంచి, అక్టోబర్ 18: అన్ని వర్గాల ప్రజల ఆకాంక్ష మేరకు సీఎం కేసీఆర్ ఎన్నికల హామీలు ప్రకటించారని ఎంపీపీ వజ్జా రమ్య అన్నారు. మండలంలోని అనంతనగర్, సదాశివపురం, గువ్వలగూడెం తదితర గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ సమావేశాల్లో ఆమె మాట్లాడారు. ఎన్నికల్లో పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. గ్రామ అధ్యక్షుడు మేలక వెంకటేశ్వర్లు, జిల్లపల్లి కాంతయ్య, బోయిన శేషగిరి, బీ వెంకటరమణ, రైతుబంధు సమితి అధ్యక్షుడు శాఖమూరి సతీష్, మరికంటి రేణుబాబు, సైదిరెడ్డి, మల్లికార్జున్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# బతుకమ్మా.. బతుకమ్మా


ఖమ్మం రూరల్: బతుకమ్మ ఆడుతున్న జడ్పీటీసీ


కూసుమంచి: జేవీఆర్ కళాశాలలో..

కూసుమంచి, అక్టోబర్ 18: కూసుమంచిలోని జలగం వెంగళరావు డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థులు బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ రమేశ్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కట్టా శేఖర్‌రెడ్డి, సిబ్బంది, విజయలక్ష్మి, నరేశ్, భద్రం విద్యార్థులు పాల్గొన్నారు.

కూసుమంచి రూరల్, అక్టోబర్ 18: మండల పరిధిలోని గ్రామాల్లో ఐదో రోజు అట్లతద్దె బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మహిళలు బతుకమ్మలు తయారు చేసి ఊరేగింపుగా గ్రామ శివారులో ఆడిపాడారు. అనంతరం చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.


కూసుమంచి రూరల్ : బతుకమ్మలతో మహిళలు


తిరుమలాయపాలెం: మండల పరిషత్‌లో..

తిరుమలాయపాలెం, అక్టోబర్ 18: మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు బతుకమ్మ ఆడారు. ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, ఎంపీవో రాజేశ్వరీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్, అక్టోబర్ 17: మండలంలోని పొన్నెకల్ శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు జరిగాయి. శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, డైరెక్టర్ మల్లెంపాటి సాయి గీతిక హాజరయ్యారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణ మూర్తి, కళాశాల చైర్మన్ శ్రీధర్, సీఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు. జలగం నగర్‌లో దుర్గాదేవి విగ్రహం వద్ద భక్తులు భజన నిర్వహించారు. దేవీ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన భజనకు కాలనీవాసులు హాజరయ్యారు.

ఖమ్మం రూరల్, అక్టోబర్ 18: మండలంలోని అన్ని గ్రామాల్లో ఐదో రోజు మహిళలు సంబురాలు చేసుకున్నారు. గడిచిన ఐదురోజుల నుంచి వేడుకలు జరుగుతున్నాయి. ఆర్ఎస్‌నగర్, మంగళగూడెంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళగూడెంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్ దంపతులు హాజరై బతుకమ్మల వద్ద ప్రత్యేక పూజలు చేశారు.


శ్రీచైతన్య ఇంజినీరింగ్‌లో బతుకమ్మ సంబురాలు


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds

**WANTED**

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**PLOT FOR SALE**

★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాదారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.
KMM-NT-320527

**CHANGE OF NAME**

I, APURI SUKESINI DEVI (old name), W/o. Apuri Ramanaiah, R/o. H.NO. 11-9-32, Burhanpuram, Khammam Urban Mandal, Khammam District, Telangana-507001, Changed my name as APURI SUKESHINI (New name). Henceforth, I shall be called as APURI SUKESHINI for all purposes.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.